


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152




సంపుటి : 2 సంచిక : 180 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 24 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 180 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 24 May 2025 PAGES : 8 PRICE : 3/-

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ తో నా సమావేశం అద్భుతంగా సాగింది

ఢిల్లీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

భారత రక్షణ, ఏరోస్పేస్ రంగంలో ఏపీని కీలక కేంద్రంగా మార్చే ప్రణాళికపై చర్చ

థీమాటిక్ డిఫెన్స్ హబ్‌లు, డీఆర్‌డీఓ అనుబంధ కేంద్రాలపై ప్రతిపాదన

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఏపీ కట్టుబడి ఉందని వెల్లడి

కేంద్ర మంత్రి సానుకూల స్పందన, పూర్తి మద్దతుపై చంద్రబాబు హర్షం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 23)



ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో, ఆయన నేడు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో థీమాటిక్ డిఫెన్స్ హబ్‌ల ఏర్పాటు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) స్థాపన వంటి ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందు ఉంచినట్లు చంద్రబాబు వివరించారు. వీటితో పాటు, రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు -మిగతా 2లో

## పీకల్లోతు ఉగ్రవాదంలో పాక్ ఆర్మీ.. ధ్వజమెత్తిన జైశంకర్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)



భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విదేశాల్లో పాకిస్థాన్ చర్యలను ఎండగడుతున్నారు. ఈక్రమంలో నెదర్లాండ్స్‌కు చెందిన మీడియాకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తన గడ్డపై జరుగుతోన్న ఉగ్రవాద కార్యకలాపాల గురించి పాకిస్థాన్‌కు తెలియదనే భావనను మంత్రి తీవ్రంగా ఖండించారు. పాక్, ఆ దేశ ఆర్మీ రెండూ ఉగ్రవాద కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయన్నారు. "ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుకట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారు. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద -మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వానికి గుడ్ న్యూస్.. ఆర్‌బీఐ భారీ డివిడెండ్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)




కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ చెప్పింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను డివిడెండ్‌గా రూ.2.69 లక్షల కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్రానికి ఆర్‌బీఐ రూ.2.1 లక్షల కోట్లు చెల్లించింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఈ మొత్తం 27.4 శాతం మేర పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఆర్‌బీఐ రూ.87,416 కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించింది. ఏటికేడు ఈ మొత్తం పెరుగుతూ వస్తోంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ కేంద్ర -మిగతా 2లో

# ఐక్యతతో అభివృద్ధి సాధిద్దాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 23)

ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే నిధులొక్కటే సరిపోవని, ప్రజలందరి ఐక్యత, భాగస్వామ్యం, చొరవ అవసరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఊరు అభివృద్ధి చెందాలంటే ప్రతి అంశాన్నీ మనదిగా భావించాలని, 'మన ఊరు-మాటామంతి' కార్యక్రమం ఉద్దేశం అదేనని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం జిల్లా టెక్కలి భవానీ థియేటర్ వేదికగా గురువారం మన ఊరు- మాటామంతి కార్యక్రమం ఆత్మీయంగా సాగింది. టెక్కలి మండలం రావివలస పంచాయతీ గ్రామస్థులను టెక్కలిలోని భవానీ థియేటర్‌కు పిలిపించి, అక్కడ కూర్చోబెట్టగా.. పవన్ కల్యాణ్ అమరావతి నుంచి వారితో వర్చువల్‌గా మాట్లాడారు. పెద్ద తెరపై పవన్ కనపడుతూ మాట్లాడుతుంటే, గ్రామస్థులు మైకులో మాట్లాడారు. ఇదంతా వారికి ఒక విభిన్న అనుభవంగా మిగిలింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "పార్టీలకతీతంగా గ్రామాల్లో ఐక్యంగా ఉండాలి. పిల్లలు సెల్‌ఫోన్లు చూసుకోకుండా, టీవీలకు అతుక్కోకుండా ఆడుకునేలా చూడాలి. వారికి దేహదారుఢ్యం చాలా అవసరం. ఆడబిడ్డలకు రక్షణ కవచంగా నిలవాలి. పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి. ఊరి నుంచి ఉన్నతస్థాయికి వెళ్లినవారు ఊరికి కొంత కేటాయించాలి. ముఖ్యమంత్రి ఆలోచన కూడా అదే" అని తెలిపారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు విని, పరిష్కారానికి రూ.15 కోట్లు మంజూరు చేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్ఎల్ నాయుడు మాట్లాడుతూ, రావివలస ఎండల మల్లన్న ఆలయానికి వెళ్లే రహదారులు ఇరుగ్గా ఉన్నాయని, పంచాయతీలో కాలువల వ్యవస్థ లేదని.. రావివలస, దామోదరపురం గ్రామాల్లో శ్మశానవాటికలకు రహదారులు లేవని చెప్పారు. మొత్తం రహదారుల నిర్మాణానికి రూ.5.31 కోట్లు అవసరమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలపగా, పనులు మంజూరుచేస్తున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. జగదీశ్వరి అనే మహిళ తాగునీటి సమస్య గురించి ప్రస్తావిస్తూ తడబడడంతో ఉపముఖ్యమంత్రి కలగజేసుకుని, 'ఇంట్లో ఎలా మాట్లాడతారో అలానే మాట్లాడండి. తిట్టాలనిపిస్తే తిట్టండి' అనడంతో నవ్వులు విరిశాయి. నీళ్లు సన్నగా వస్తున్నాయని ఆమె చెప్పడంతో కొత్త ట్యాంకు మంజూరు చేస్తున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. -మిగతా 2లో

## 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాదానికి దీటైన జవాబు



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)

పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పహల్గాం దాడులతో అన్ని హద్దులూ దాటిన ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించడానికి.. వారి స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిందన్నారు. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను భారత్ బయటపెట్టడంతో.. ఆ దేశం ఉగ్రవాదులను పోషిస్తుందనే నిజం మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా కొనియాడిందని షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం.. నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం.. త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా అన్నారు. పాక్.. భారత్‌పై క్షిపణులు ప్రయోగించిన సమయంలో దేశాన్ని కాపాడడంలో బీఎస్ఎఫ్ దళాలు ముఖ్యపాత్ర పోషించాయని అమిత్ షా అన్నారు. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్రను అభినందించారు. పాకిస్థాన్ చేస్తున్న -మిగతా 2లో

## వేల కోట్లు దోచేసి.. ఆధారాలు చెరిపేసి..

3.58 లక్షల జీబీల డేటా నాశనం చేసిన వైకాపా మద్యం ముఠా

ఆ డేటా 375 కోట్ల పేజీలు, రికార్డులు, డాక్యుమెంట్లకు సమానం

ఓ భారీ కుంభకోణంలో ఈ స్థాయి డేటా విధ్వంసం.. బహుశా దేశ చరిత్రలో ఇదే ప్రథమం!

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)



నూతన మద్యం విధానం ముసుగులో రూ.వేల కోట్ల దోపిడీకి తెగబడ్డ 'వైకాపా మద్యం ముఠా' అందుకు సంబంధించిన కీలక ఆనవాళ్లు, ఆధారాలేవీ లభించకుండా పెద్ద ఎత్తున ధ్వంసం చేసింది. ఒకటో, రెండో కాదు ఏకంగా 350 టెరాబైట్లు.. అంటే 3.58 లక్షల జీబీల డేటాను నామరూపాల్లేకుండా నాశనం చేసింది. ఫోరెన్సిక్ రికవరీకి కూడా వీల్లేకుండా వాటన్నింటినీ చెరిపేసింది. ధ్వంసం చేసిన డేటా పరిమాణం కనీసం 375.80 కోట్లకు పైగా పేజీలు, రికార్డులు, డాక్యుమెంట్లంత (ఒక్కోటి -మిగతా 2లో

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)



తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధికి ఎన్ని రూ.వేల కోట్ల నిధులైనా ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. పలు కొత్త రైల్వే లైన్లకు, స్టేషన్లకు భూములు అవసరమని, వేగంగా భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్టు భారాస ప్రభుత్వ తీరు కారణంగా ఐదారేళ్లు ఆలస్యమైందని, త్వరలోనే వీటి పనులు చేపడతామని చెప్పారు. అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలన్నారు. అమృత్ భారత్ పథకం కింద రాష్ట్రంలో పునరభివృద్ధి చేసిన బేగంపేట (హైదరాబాద్), కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను ప్రధాని మోదీ గురువారం రాజస్థాన్‌లోని బీకనేర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ మూడు సహా దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. దీన్ని పురస్కరించుకుని బేగంపేట రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'అభివృద్ధి పనులను తక్కువ చేసి చూపుతూ 'ఎక్స్'లో విమర్శలు చేసే మాజీ మంత్రి కేటీఆర్ నిజాలను గ్రహించాలి. ఎంఎంటీఎస్ రెండో దశ ఏడెనిమిదేళ్ల ఆలస్యానికి భారాస పాలకులే కారణం. అవసరమైతే కాజీపేటలో రూ.580 కోట్లతో కోచ్‌ల ఉత్పత్తి తయారీ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ చేసిన భూమిపూజ, తెలంగాణలో కేంద్రం చేస్తున్న రైల్వే అభివృద్ధి వివరాలతో ఆయనకు లేఖ పంపుతా. రాష్ట్రవ్యాప్తంగా నూతన రైల్వే ప్రాజెక్టులు, ఇప్పటికే ఉన్నవాటిని -మిగతా 2లో

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 23)

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది.



ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎన్ఏటీఎఫ్) లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల -మిగతా 2లో

## మద్యం కుంభకోణంలో.. మీ పాత్రపై విచారణ ఎందుకు కోరడం లేదు?

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 23)

'మద్యం కుంభకోణంలో మీపై ఆరోపణలొస్తే సీబీఐని పిలిపిస్తారా? సిటింగ్ జడ్జితో విచారణ చేయిస్తారా? ఏ విచారణనైనా చేసుకోండి... అని అసెంబ్లీకి వెళ్లి ఎందుకు అనలేకపోతున్నారు? తప్పు ఉంటే ఉరితీయండని అనలేక పోతున్నారంటే మీరే దోషి అని ప్రజలకు అర్థమవుతోంది' అని మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు.



'ఇప్పటికైనా అసెంబ్లీకి వెళ్లి విచారణ కోరండి. తప్పు ఉంటే ఉరితీయండని చెప్పి మీ నిజాయతీని నిరూపించుకోండి?' అని జగన్‌కు హితవు పలికారు. 'మీ హయాంలో లిక్కర్ అమ్మకాల్లో డిజిటల్ -మిగతా 2లో

## బియ్యం కార్డుల్లో మార్పుచేర్పులు నిరంతర ప్రక్రియ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 23)

కొత్తగా బియ్యం కార్డుల కోసం, అలాగే పాతవాటిలో మార్పుచేర్పుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, అది నిరంతరం జరిగే కార్యక్రమమని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం నాటికి 5,48,176 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో మార్పుల కోసం 4,09,000 దరఖాస్తులు అందగా, కొత్త కార్డుల కోసం వచ్చినవి 60,000 అని వివరించారు. కొత్త దరఖాస్తులను 21 రోజుల్లో పరిశీలించి అర్హులైన వారికి జూన్‌లో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులు ఇస్తామన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో బియ్యం కార్డుల సమాచారమంతా గ్రామ/వార్డు సచివాలయాలతో అనుసంధానించడంతో సమస్యలు ఎదురయ్యాయని వాటిని ఎప్పటికప్పుడు పరి ష్కరిస్తున్నామని చెప్పారు. విజయవాడలో గురువారం ఆయన రేషన్ డీలర్ల సంఘ ప్రతినిధులతో సమా వేశమయ్యారు. అనంతరం పౌర సర ఫరాల శాఖ ఎక్స్‌అఫిషియో కార్యదర్శి -మిగతా 2లో



## మొదటిపేజీ తరువాయి

## ఐక్యతతో అభివృద్ధి సాధిద్దాం

**గ్రామస్థులు చెబుతున్న సమస్యలను నోట్ చేసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**

పిల్లల ఉన్నత చదువుకు రుణాలిస్తే తనలాంటి డ్వాక్రా మహిళలకు మేలు కలుగుతుందని దాసరి భారతి అనే మహిళ చెప్పగా, ఫీజుల సమస్య ఉంటే తాను చూస్తానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి గ్రంథాలయం కావాలని నర్తు కృష్ణారావు కోరగా, ఏర్పాటుచేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంకా పలువురు గ్రామస్థులు పలు సమస్యలను ప్రస్తావించారు.

మాటామంతి కార్యక్రమం ఇలా ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. గ్రామాభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరయ్యాయి. సర్పంచి సర్లాన బాలకృష్ణ పేరును పవన్‌కల్యాణ్ రెండుసార్లు ప్రస్తావించినా, వైకాపా మద్దతుదారుడైన ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఆయన్ను అడిగినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పమన్నారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో ఉండటంతో వర్చువల్‌గా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఏపీఎస్ఐఆర్‌డీ కమిషనర్ ఆర్.ముత్యాలరాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాదానికి దీటైన జవాబు

తప్పిదాల వల్ల భారత్ అనేక దశాబ్దాలుగా ఉగ్ర సమస్యను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి భారత్ ఉగ్ర దాడులకు గట్టి బదులిస్తోందని అన్నారు. పహల్గాం ఘటన సమయంలో ఉగ్రవాదులు పర్యాటకులను మతం అడిగి మరీ చంపడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు.ఆపరేషన్ సిందూర్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని.. వాటిలో 2 వాటి ప్రధాన ఉగ్ర కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఈ దాడిలో పాక్ ప్రజలకు గానీ, సైనిక స్థావరాలకు గానీ ఎటువంటి నష్టం కలిగించలేదని స్పష్టంచేశారు. కానీ పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై.. ఉగ్రవాదానికి మద్దతు పలికారని అమిత్‌షా అన్నారు. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసిందని.. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమయ్యిందని తెలిపారు. 1965 నుంచి నేటివరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు దేశం తరపున నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పీకల్లోతు ఉగ్రవాదంలో పాక్ ఆర్మీ.. ధ్వజమెత్తిన జైశంకర్

నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వారు ఎక్కడ ఉంటారో తెలుసు. వారు ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసు. వారి మధ్యలో ఉన్న సంబంధాలు తెలుసు" అని జైశంకర్ ఘాటుగా స్పందించారు. పహల్గాం ఉగ్రదాడిని ఉద్దేశించి మాట్లాడుతూ.."పాకిస్థాన్ తన ప్రమేయం లేదని నటించకూడదు. పాక్ ప్రభుత్వం ఉగ్రసంస్థలకు సహకారం అందిస్తోంది. పాక్ ఆర్మీ సరిహద్దు ఉగ్రవాదంలో పీకల్లోతు కూరుకుపోయింది" అని ధ్వజమెత్తారు. ఉగ్రవాదం, జమ్మూకశ్మీర్ అంశం భారత్‌కు వేర్వేరు అంశాలని తేల్చిచెప్పారు.ఇంతకుముందు కూడా మంత్రి ఘాటుగా స్పందించిన సంగతి తెలిసిందే. పాక్ నేతలు, మరీ ముఖ్యంగా ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ మత ఛాందసవాదంపై జైశంకర్ విమర్శలు చేశారు. "మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడించారు. కాల్పుల విరమణపై భారత్-పాక్ నేరుగా చర్చలు జరిపాయన్నారు. కాల్పులు ఆగాలంటే వారు (పాక్) నేరుగా తమతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టంచేశామని మంత్రి క్లారిటీ ఇచ్చారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. దానికి బదులుగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.

## కేంద్ర ప్రభుత్వానికి గుడ్ న్యూస్.. ఆర్‌బీఐ భారీ డివిడెండ్

బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ద మొత్తంలో మిగులు నిధులను బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, రిస్క్ ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. కంటిజెంట్ రిస్క్ బఫర్ లెవల్‌ను కూడా 6.5 శాతం నుంచి 7.50 శాతానికి పెంచింది.

ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు-కమీషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ చెల్లించడం గమనార్హం.

## వేల కోట్లు దోచేసి.. ఆధారాలు చెరిపేసి..

100 కేబీ లెక్కన) ఉంటుందని అంచనా. 2019 నుంచి 2024 మధ్య ఎప్పటికప్పుడు వ్యవస్థీకృతంగా ఈ డేటా ధ్వంసానికి పాల్పడ్డారు. ఇదంతా వివిధ కంపెనీలకు సంబంధించి మద్యం ఉత్పత్తి, సరఫరా, ఎగుమతులు, సుంకం రహిత కొనుగోళ్లు, ఎక్సైజ్ మినహాయింపులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమాచారమే. ఏపీఎస్‌బీసీఎల్ నిర్వహించిన ఆడిట్ ట్రయల్స్, సిట్, సీఐడీ చేసిన తనిఖీల్లో ఈ రికార్డుల ధ్వంసం విషయం వెలుగుచూసింది. లభ్యమైన, అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తేనే ఈ కుంభకోణంలో రూ.వేల కోట్లు కొల్లగొట్టినట్లు తేలింది. ధ్వంసమైన డేటా, రికార్డులు కూడా దొరికి, వాటిని విశ్లేషించి ఉంటే.. ఈ కుంభకోణంలోని మరిన్ని మూలాలు బయటకొచ్చి ఉండేవి. దేశ చరిత్రలోనే ఈ స్థాయిలో ఓ భారీ కుంభకోణానికి సంబంధించిన డేటా విధ్వంసం జరగటం బహుశా ఇదే తొలిసారి. ఈ నేరపూరిత కుట్రలో నాటి ప్రభుత్వ పెద్దలు, వారి సంబంధీకులతో కూడిన ముఠా సభ్యులు, ఏపీఎస్‌బీసీఎల్ అధికారులు, పలు మద్యం కంపెనీల ప్రతినిధులు, విదేశీ సాఫ్ట్‌వేర్ నిపుణులు కొందరు భాగస్వాములుగా ఉన్నట్లు తేలింది.

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాం

విస్తరించేందుకు రూ.80 వేల కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రధాని మంజూరు చేసిన కొమురవెల్లి స్టేషన్ నిర్మాణం పూర్తి చేసి.. దసరాకు మల్లన్న భక్తులకు స్టేషన్‌ను అంకితం చేస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే అభివృద్ధిని గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రసంగంలో విమర్శించారు. యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ రైల్వేలైన్‌కు త్వరలోనే భూసేకరణ చేస్తామని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని చెప్పారు. బేగంపేట స్టేషన్ పునరభివృద్ధిని చూసి నమ్మలేకపోతున్నానని, ఎయిర్‌పోర్టును తలపించేలా ఉందని ప్రశంసించారు. కరీంనగర్‌లో జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్. పక్కన పొన్నం ప్రభాకర్, చిత్రంలో కొమరయ్య, అంజిరెడ్డి, గోపాలకృష్ణ అంతర్జాతీయ ప్రమాణాలతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్లు శ్రీనివాసవర్మ

వరంగల్‌లో జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ. పక్కన పొంగులేటి శ్రీనివాసరెడ్డి,చిత్రంలో బస్వరాజు సారయ్య, ధర్మారావు, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీకే అరుణ, గుండు సుధారాణి, బండా ప్రకాశ్, కడియం కావ్య ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రైల్వేస్టేషన్లను 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు జంక్షన్ పాయింట్‌గా ఉన్న కాజీపేట స్టేషన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. మెట్రో రెండో దశ నిర్మాణ పనులకు సంబంధించి రూ.24,500 కోట్ల ప్రతిపాదనను కేంద్రం ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి, బస్వరాజు సారయ్య, ద.మ. రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

**11 ఏళ్లలో 20కి పైగా రైల్వే ప్రాజెక్టులు**

**బండి సంజయ్**

కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా రైల్వే ప్రాజెక్టులను 2,298 కి.మీ. మేర చేపట్టినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం రూ.5,337 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. జమ్మికుంట స్టేషన్‌ను త్వరలోనే అమృత్ భారత్ నిధులతో ఆధునికీకరిస్తామన్నారు. కరీంనగర్-హసన్‌పర్తి మార్గానికి రూ.1,480 కోట్లు అవసరమని, డీపీఆర్ సిద్ధం చేయించామని.. ఈ మార్గం మంజూరుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నుంచి తిరుపతికి వారంలో కనీసం నాలుగు రోజులైనా రైలును నడిపించేలా సంజయ్ చొరవ చూపించాలని కోరారు. శిరిడీకి రైలు సౌకర్యం కల్పించాలని కోరారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది.ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది.ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మద్యం కుంభకోణంలో.. మీ పాత్రపై విచారణ ఎందుకు కోరడం లేదు?

చెల్లింపులు ఎందుకు లేవో సమాధానం చెప్పాలి? వచ్చిన ఆదాయం ఎక్కడికి పోయిందో వివరించాలి' అని డిమాండ్ చేశారు. 'లిక్కర్ మాఫియాపై మీడియాలో డైలీ థ్రిల్లర్ సిరీస్ రావడంతో వైకాపా నేతల్లో భయం పట్టుకుంది. వారిలో ఆ భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని నింపేందుకు పోలీసుల పట్ల జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. బట్టలూడదీస్తాం... తరిమి కొడతాం... ఎక్కడున్నా పట్టుకొస్తాం... విదేశాలకు వెళ్లినా వదిలిపెట్టం... అని అంటున్నారు. సీఎంగా ఉన్న రోజుల్లో మీరు పోలీసులను ఎలా వాడుకున్నారో జనం మరచిపోలేదు' అని షర్మిల ఎద్దేవా చేశారు.

**ఆందోళన విరమించేది లేదు**

'విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల కోసం దీక్షకు దిగితే ఎందుకు అడ్డుకుని అరెస్టు చేశారు? కార్మికుల పక్షాన పోరాడటం నేరమా? 2 వేల మందిని అన్యాయంగా తొలగించారు. మరో 3 వేల మందిని తొలగించేందుకు రంగం సిద్ధం చేశారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? మా దీక్ష భగ్నం చేసినా ఆందోళన విరమించేది లేదు' అని షర్మిల స్పష్టంచేశారు. 'కాంగ్రెస్ మహాసముద్రం. ఇందులో చెత్త కూడా ఉంటుంది. అది కిందనే ఉంటూ అప్పుడప్పుడూ పైకి తేలుతుంది. చాక్లెట్, బిస్కెట్ ఇవ్వలేదని అలిగే వాళ్లుంటారు. చేయగలిగేదేమీ లేదు' అని పార్టీలో తనకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రచారంపై షర్మిల వ్యాఖ్యానించారు.

## బియ్యం కార్డుల్లో మార్పుచేర్పులు నిరంతర ప్రక్రియ

సౌరభ్ గౌర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 'జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు ఇస్తాం. 15,00,050 మంది వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దే సరకులు అందించే ఏర్పాటు చేస్తున్నాం' అని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకుంటున్న చర్యలను మనోహర్ వివరించారు. వివాహమైన వారు బియ్యం కార్డులో పేరు చేర్చుకోవాలంటే వివాహ పత్రిక, ఫొటోలు, సర్టిఫికెట్లు అవసరం లేదు. వాటిని అడగొద్దని గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బందికి స్పష్టం చేశాం. వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించాం.

వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, విదేశాల్లో ఉంటున్న వారు కార్డుల నుంచి తమ పేరు తొలగించుకునేందుకు అవకాశం ఇచ్చాం. కుటుంబంలో ఎవరైనా చనిపోయి ఉంటే వారి పేర్లను తొలగించవచ్చు. హిజ్రాలకు బియ్యం కార్డులు ఇస్తాం. వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబ యజమాని పేరు మార్చుకోవచ్చు. కొన్ని కార్డుల్లో మగవారు ఆడవారిగా, ఆడవారు మగవారిగా పొరపాటున నమోదైంది. ఇంటి యజమాని పేర్లలోనూ తప్పులున్నాయి. గతంలో జేసీ స్థాయిలో మాత్రమే వాటిని మార్చే అవకాశం ఉండగా.. ఇప్పుడు తహసీల్దారు స్థాయిలోనే సవరించే అవకాశం కల్పించాం. ఒంటరి మహిళల నుంచి కూడా బియ్యం కార్డులకు దరఖాస్తులు తీసుకోవాలి. తిరస్కరించకూడదు. రెండు మూడు రోజుల్లో వాటిని అప్‌లోడ్ చేసే ఆప్షన్ ఇస్తాం. కుటుంబంలో ఒకరిని తొలగించి, మిగిలిన వారికి కార్డు ఇవ్వాలంటే ఒక సమస్య ఉంది. హౌస్‌హోల్డ్ (కుటుంబ) సర్వే ఆధారంగా తీసుకున్న సమాచారం అంతా గ్రామ/వార్డు సచివాలయాల్లో ఉండటమే దీనికి ప్రధాన కారణం. దీనిపై సీఎంతో చర్చించి, వారంలో నిర్ణయం తీసుకుంటాం. సర్వర్ సమస్య 2 రోజుల్లో కొలిక్కి వస్తుంది.

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ తో నా సమావేశం అద్భుతంగా సాగింది

ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.




## జరుగుమల్లి ఎస్ఐను సస్పెండ్ చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

దళిత మంత్రి స్వామి ఇలాకాలో బుద్ధుడు, అంబేద్కర్ జయంతి ఊరేగింపులను అడ్డుకున్న ఘటనలపై 40 రోజులైనా వీడియో వైరల్ అయిన అధికార తెలుగుదేశం నాయకులపై కేసు కట్టనందుకు నిరసనగా నేడు జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో కలిసి జరుగుమల్లి ఎస్ఐ ను సస్పెండ్ చేయాలని అంబేద్కర్‌ను అవమానించిన అగ్రకుల నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత నేత నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అంబటి కొండలరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు రఘురాం, మోజస్ , కాకుమాను రవి, కంకణాల ఆంజనేయులు, ఫిర్యాదు మద్దిరాల జగదీష్ తదితరులు ఉన్నారు.




## నెల్లూరు మినీ మహానాడులో పాల్గొన్న టిడిపి నాయకులు కోమట్ల





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 23) కరేడు పంచాయతీ అలగాయిపాలెం రెడ్డిపాలెంకు చెందిన టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను, కోమట్ల శీను,నెల్లూరు విపిఆర్ ఫౌండేషన్ హాల్లో శుక్రవారం జరిగిన మినీ మహానాడు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ను, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసారు.

## కుట్టుపని నేర్చుకునే మహిళలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా మిషన్ల పంపిణీ

### శావల్యాపురంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 23)

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శిక్షణ కేంద్రాల్లో కుట్టుపని తర్ఫీదు పొందుతున్న మహిళలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భార్య భర్త ఇద్దరూ కష్టపడితే తప్ప అవసరాలు గడవని పరిస్థితుల్లో అందర్నీ ఆర్థిక స్వావలంబన వైపు నడిపించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తరహా కార్యక్రమాలు శ్రీకారం చుట్టారని తెలిపారు. శావల్యాపురంలో ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ కుట్టు పని నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు, తమ కుటుంబాలకు అండగా నిలబడటానికి అవకాశం లభిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతకు ఎంతగానో దోహదపడతాయన్నారు. శిక్షణ ఇచ్చేవారు కూడా మిషన్ల సంఖ్య పెంచుకోవాలని, ఎక్కడా రాజీపడొద్దని సూచించారు . వచ్చే మహిళలు అందర్నీ పూర్తిస్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దాలన్నారు. శిక్షణ తీసుకుంటున్న వారిలో 80% హాజరు ఉండి, చివరన పరీక్షలో ఉత్తీర్ణులైతే ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తామని అన్నారు. ఆ అవకాశం ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం రేషన్ కార్డులకు దరఖాస్తు లు తీసుకుంటున్నామని, 2నెలల్లో కొత్త పింఛన్లు కూడా ఇస్తామని తెలిపారు. ఒకే సంతకం తో పింఛన్‌ను రూ.1000 పెంచి రూ.4వేలు చేసిన చంద్రబాబు కృషిని గుర్తు పెట్టు కోవాలన్నారు. వచ్చే నెలలో యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించబోతున్న గిన్నిస్‌బుక్ ప్రయత్నంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని, పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రూ. 10లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడికి చిరు సత్కారం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 23)

ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నూతన కమిటీ శుక్రవారం ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలోకి జిల్లా ఉపాధ్యక్షుడిగా పొదిలికి చెందిన షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణను ఎన్నుకోవడం జరిగింది. (తరువాయి 5లో...)

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి






### రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి
### ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం
### అర్హులకు ఇళ్ళ పట్టాలు, అక్రిడిటేషన్లు అందిస్తాం
### అట్టహాసంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మహాసభ

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 23)

జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాస్తవాలకు ప్రతిబింబింగా కథనాలు రాయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ఒంగోలు ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్, వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఎపిడబ్ల్యుజెఫ్) జిల్లా 6వ మహాసభ శుక్రవారం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహిచారు. ముఖ్య అతిథిగ హాజరైన రాష్ట్రమంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పాటు చేసిన నాల్గో స్తంభం మీడియా అని, ప్రభుత్వం చేస్తున్న లోపాలు ఎత్తిచూపటంలో జర్నలిస్టులకు పాటి లేదన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యేలు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులు మందుకొస్తున్నా జర్నలిస్టు సంఘాలలోని అంతర్గత సమస్యలతో అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు పోటీపడటంతో తప్పులేదని, అసత్య కథనాలు రాయటం మంచి పద్దతి కాదన్నారు. (జర్నలిస్టులు అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తామని, జిల్లా కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు.

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ విలువలతో కూడిన వృత్తి చేసే వ్యక్తులలలో జర్నలిస్టులు ముందు వరుసలో ఉంటా రన్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపటం సరైందే కాని ఇపారిఅన వార్తలు రాయటం మానుకోవాలనారు. సమాజానికి ఉపయోగ పడే సమాచారాన్ని అందించాలని కోరారు. (తరువాయి 4లో...)




## జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా ఎస్‌కె చిన్న కరీముల్లా, ఉపాధ్యక్షులుగా రాధాకృష్ణ, రాజశేఖర్, రామకోటిరెడ్డి
### అభినందనలు తెలిపిన మీడియా ప్రతినిధులు, ఆత్మీయులు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 23)

మహాసభ అనంతరం ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా వి భక్తవత్సలం, అధ్యక్షులుగా ఎస్‌కె చిన్న కరీముల్లా (ఆంధ్రప్రభ బ్యూరో ఇన్‌ఛార్జి), ప్రధాన కార్యదర్శిగా దాసరి సునీల్ (వార్త ఎడిషన్ ఇన్‌చార్జి), ఉపాధ్యక్షులుగా ఓబులశెట్టి రాధాకృష్ణ (షణ్ముఖ వెలుగు ఎడిటర్), ఉప్పుటూరి రాజశేఖర్ (వార్త), రాగిపిండి రామకోటిరెడ్డి (ప్రజాశక్తి) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఫడిదపు రవికుమార్ (సింగరాయకొండ), రావిపాటి సుధాకర్, తలారి శైలజ, కోశాధికారిగా ఏసుపోగు కోటయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కె ఖుషీదా, వెన్నా శ్రీనివాసరెడ్డి, పోలేపల్లి మహేష్, రెక్కల వెంకటేశ్వరరెడ్డి, మేడికొండ శ్రీనివాసులు, ఎం శ్రీహరి, షేక్ కరిముల్లా, బి నాగేశ్వరరావు, ఎం ప్రసాద్ బాబు, చింతలపూడి వాసులు ఎన్నికయ్యారు. (తరువాయి 5లో...)

## “మహానాడు” పసుపు సైనికుల అతి పెద్ద పండుగ






### మనమంతా ఒకే కుటుంబం
### కేసులు పెట్టారు... జైలుకు పంపారు... ఎక్కడా తొనకలేదు... బెదరలేదు
### కడపలో జరిగే మహానాడును విజయవంతం చేద్దాం
### వైకాపా పాలనలో గత ఐదేళ్లు ప్రజలు నరకం అనుభవించారు.
### ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది
### కడప మహానాడుకు లక్షలాదిగా తరలివెళదాం... విజయవంతం చేద్దాం
### పెద్ద ఎత్తున తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు
### మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం
### ఒంగోలులో శాశ్వత జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు
### జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 23)

“మహానాడు” ఈ పేరు వింటేనే తెలుగుదేశం పార్టీ నాయకలు... కార్యకర్తలు... అభిమానుల్లో మాటల్లో చెప్పలేని ఆనందం, ఒక పులకింత అని, ఇది పసుపు పండుగ అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు, టూరిజం బోర్డ్ చైర్మన్ డా.నూకసాని బాలాజీ, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, కొండపి శాసన సభ్యులు డా.డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి, ముత్తముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్. విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్‌లు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మార్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు తదితర నేతలు స్పష్టం చేశారు. ఈ నెల 27, 28 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం మహానాడును పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి (తరువాయి 5లో...)




## గిరిజన, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, బాపట్ల, మే 23)

శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని గిరిజన, దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వేటపాలెంలో 60 మంది యానాది కులానికి చెందిన వారికి ఆలస్యపు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసియున్నారని, ఆధార్ ఎన్రోల్మెంట్ కొరకు కావలసిన డోమి సెల్ ధ్రువీకరణ పత్రాలు కోరుతూ వచ్చిన ఫిర్యాదునకు ఆయన స్పందించి వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. అక్కయ్యపాలెం పంచాయతీలో 300 యానాదుల కుటుంబాలకు స్మశానం కొరకు స్థల సేకరణ చేసి నివేదిక అందించాలని (తరువాయి 5లో...)

## దేవుడిని దర్శించుకున్నారు....

### తిరుగు ప్రయాణంలో దేవుడి దగ్గరకు వెళ్ళారు
### రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి
### ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మే 23)

మహానంది పుణ్యక్షేత్రంలో బాపట్ల మండలం స్టూవర్ట్‌పురం గ్రామానికి చెందిన ఓ కుటుంబం స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. తిరుగు ప్రయాణం ప్రారంభించిన వారు కొమరోలు (తరువాయి 5లో...)

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి























అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తాను ముందు ఉ ంటానన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలపై వార్తలు రాసే క్రమంలో ప్రజాప్రతినిధులను సంప్రదించాలని తాము స్పందించకపోతే కథనాలు రాయవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వ సంస్థలు దెబ్బతిని ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతాయన్నారు. తమ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందు కృషి చేస్తామన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లా డుతూ ప్రభుత్వం ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉన్నారని, అటువంటి వారి సంక్షేమానికి తాము కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు వారికొచ్చే చాలీచాలని జీతాలలో కుటుంబాలు నెట్టుకొస్తున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ విలువతో కూడిన జర్నలిజం సమాజానికి అవసరమని, కొందరు జర్నలిస్టులు రాసే కథనాలు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మీడియాకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న తీరును ఆనాటి పత్రికలు ప్రజలకు తెలియజేసి ఉత్తేజాన్ని రేకెత్తించాయన్నారు. మంచి పనులను ప్రోత్సహిస్తే మరిన్ని చేయటానికి అవకాశం ఉందని, అదిశగా జర్నలిస్టులు ఆలోచించాలన్నారు. దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసేది జర్నలిస్టులని, నీతి నిజాయితీతో వారు వ్యవహరిస్తారన్నారు. జనం నాడి తెలిసినవారని, అక్రమాలు వెలికితీస్తారన్నారు. ఇటువంటి వారికి అందుబాటులో ఉంటానని, ఎలాంటి వైద్య సదుపాయాలు అవసరమైన తనను తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా సంప్రదించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎమాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అవినీతి – అక్రమాలను జర్నలిస్టులు వెలికి తీస్తారని, అటువంటి వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవినీతి అక్రమాలు ప్రశ్నించే జర్నలిస్టుల పై దాడులు పెరుగుతున్నాయని, అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఏపి పర్యాటకశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పుడూ సానుకూలంగా ఉంటారన్నారు. జర్నలిస్టులు కూడా వాస్తవాలు తెలుసుకుని వార్తలను ప్రజలకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఛైర్మన్ షేక్ రియాజ్, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఏపి కమ్మ సేవా ట్రస్టు రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, ఏపియుడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి బ్రహ్మం, సీనియర్ పాత్రికేయులు నాతాని బ్రహ్మానందం, కోలా హరిబాబు, ఆర్ రామకృష్ణ, పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు సుధాకర్, మాజీ అధ్యక్షులు సిహెచ్ కాశీ విశ్వనాథ్, ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, షేక్ చిన్న కరిముల్లా, దాసరి సునీల్, ఆర్ రాజశేఖర్, బోయపాటి వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, టివి 5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, ఆంధ్రప్రభ బ్యూరో ఇన్‌ఛార్జి పి విజయభాస్కర్‌రెడ్డి, పి9 కిరణ్ కుమార్, ఎంసిఏ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, ఎడిటర్స్ అండ్ పబ్లిషర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు, జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్‌వి



# "మహానాడు" పసుపు సైనికుల అతి పెద్ద పండుగ












నియోజకవర్గ వర్గాల వారీగా భారీ ఎత్తున జన సమీకరణ చేయాలంటూ పిలుపునిచ్చారు.ఒంగోలు నగరంలోని బృందవనం ఫంక్షన్ హాల్లో శుక్రవారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహానాడు పెద్ద ఎత్తున తరలివచ్చిన నేతలు, కార్యకర్తల మధ్య కన్నుల పండుగగా జరిగింది. తోలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పేద, బడుగు వర్గాల పక్షాన నిలబడి వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. గత ఐదేళ్ల లో ఒక దుష్టుడి పాలనతో రాష్ట్రం అన్ని రకాలుగాను చిన్నాభిన్నమైందని అన్నారు. ఆ దుష్టుడుని ఎదుర్కోవడానికి పార్టీలన్నీ ఏకమై కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్రం గత వైభవాన్ని సాధిస్తుందని అన్నారు. గత రాక్షస పాలనలో వేధింపులకు, అక్రమ కేసులకు గురైన పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పసుపు పండగ కడపలో జరుగుతుందని ఈ పండక్కి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. గత రాక్షస ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకుల పై, కార్యకర్తలపై అక్రమ కేసులు వేధింపులు గురి చేశారని అలాంటి వారికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. చంద్రబాబు నాయుడిని 53 రోజుల పాటు అన్యాయంగా జైలులో ఉంచారని, అన్నింటినీ ఎదుర్కొని నిలదొక్కుకున్నామన్నారు. ఈ సంవత్సరకాలంలో కుటమి ప్రభుత్వం చేపట్టిన బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లు అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఆ సమయంలో మనం చేసిన పోరాటం వృధ్ధాగా పోలేదన్నారు. ఉద్యమించాం.. అధికారంలోకి వచ్చామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సాధ్యమవుతుందన్నారు. పెద్ద పెద్ద కార్యక్రమాలు చేస్తున్నప్పుడు చిన్న చిన్న తప్పులు లోటుపాట్లు జరగడం సహజమేనని వాటిని సమర్థించుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.జిల్లా మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ధ్వంసమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారు గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ మూడు రాజధానుల విధానాన్ని ప్రజలు వ్యతిరేకించారని, అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అని, ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేయబోతున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం, విశ్వాసానికి తెలుగుదేశం పార్టీ ప్రతీకని, తెలుగు వారి అభివృద్ధిలో విడదీయరానీ అనుబంధం ఉందన్నారు. మనం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సమయానికి చాలామంది కష్టపడిన నాయకులకు పదవులు లభించాయని, త్వరలో స్థానిక సంస్థల్లోనూ ఇతరత పదవులు వస్తాయని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. దర్శి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ తెలుగువారి పౌరుషాన్ని దేశ విదేశాల్లో తెలియ చెప్పిన ఎన్టీఆర్ కు చెప్పిన భారతరత్న అవార్డు ఇవ్వాల్సిందిగా తీర్మానం చేశారు.కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గం నుంచి మహానాడుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించారని అలాంటి రాక్షస గణానికి ప్రజలు పెద్ద మెజారిటీతో గుణపాఠం చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, యువ మంత్రి లోకే ష్ ల నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పేద బడుగు వర్గాల పక్షాన నిలబడిందని ఇలా నిలబడిన పార్టీ దేశంలో ఏ పార్టీ లేదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక మద్యం మాఫియాలు భూకబ్జాలు నీతి వేలకోట్ల అవినీతిగా యధేచ్చగా జరిగాయని విమర్శించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మంత్రివర్గ సమావేశంలో దానిపై చర్చించారని తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే స్వర్గీయ ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి మూల కారకులని అన్నారు. కడపలో జరిగే మహానాడుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వైపాలెం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు పార్లమెంట్ స్థాయిలో అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మహానాడు భారీ ఎత్తున విజయవంతం చేయడం వల్ల గత పాలకుడికి కనువిప్పు చేయాలని సూచించారు. ఎస్ఎన్పాడు ఎమ్మెల్యే బివిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు తో నియోజకవర్గంలో సాగుతున్నాయని అన్నారు. దీపం పథకం క్రింద గ్యాస్ అందిస్తున్నామని, అమరావతి రాజధానిగా పనులు జరుగుతున్నాయని అన్నారు.ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్ఛార్జ్లు పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా అందరూ ముక్తకంఠంతో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## దేవుడిని దర్శించుకున్నారు....




మండలం తాటిచెర్ల మోటు గ్రామ సమీపంలోని అమరావతి-అనంతపురం జాతీయ రహదారి పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం చేర్చారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు గజ్జల అంకాలు (40), గజ్జల భవాని (25), గజ్జల నరసింహులు (20), బొచ్చు సన్నీ (30), కర్రెద్దుల దివాకర్ (30), గజ్జల బబ్బులు (30)గా పోలీసులు తెలిపారు. గాయపడ్డ చిన్నారులలో జీతన్ పరిస్థితి విషమంగా ఉండగా శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ప్రస్తుతం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వ్యక్తిగత పనుల పై వీరు నంద్యాల జిల్లా డోన్ కు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు డ్రైవర్ దివాకర్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని విచారణలో పోలీసులు గుర్తించారు. ప్రమాద స్థలాన్ని మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు పరిశీలించారు. మృతదేహాలన్నిటిని పోస్టుమార్టం కొరకు గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీవ్ర దిగ్భ్రాంతికి గురై మృతులకు నివాళులు తెలిపి వారి కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని తెలియజేశారు.




జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడికి చిరు సత్కారం




ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ది పొదిలి కేఫ్ నందు స్నేహితులు, మీడియా ప్రతినిధులు పలువురు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది చిన్న పత్రికల విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ప్రజాశక్తి ఇన్ఛార్జి షేక్ వలీ సాహెబ్, మీడియా ప్రతినిథులు నాయబ్ రసూల్, ఆత్మీయులు కె విజయ్కుమార్, సాయి, రసూల్, ఫణి, అన్వర్, ఇతర మిత్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## గిరిజన, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి

వేటపాలెం తహసీల్దార్ను ఆయన ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం వారంలో 3 రోజులు( సోమ,మంగళ,బుధవారం) బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించాలని సహాయ,సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. వారి కోసం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన 3 రోజులు ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహించుకోవాల్సిందిగా ఆయన ఏడీ వికలాంగుల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ఉన్నటువంటి 5% కోట అమలు జరుగుతుందో లేదో చూడాలని, అదేవిధంగా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానంలో కూడా 5% ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏడిని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల కొరకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్లో 5% షాపులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. 16 మంది ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 42 వేల మంది ఉద్యోగులు ఉండగా ఇప్పటి వరకు కేవలం 6 వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేశారన్నారు. మిగిలిన వారందరూ వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రజల చేత కూడా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఎక్కువ మంది యోగాంధ్రలో పాల్గొనే విధంగా చూడాలని జిల్లా అధికారులను, తహసీల్దార్లను,ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ చేసిన తర్వాత మిగిలి మొత్తంను 5వ తేదీలోపు ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాలన్నారు. అలా జమ చేయని వారి వద్ద నుంచి వడ్డీతో వసూలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, సహాయ సంచాలకులు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు,తహసీల్దార్, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




# యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఒంగోలు యుటిఎఫ్ భవన్‌లో సహకార కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) ను ఏర్పాటు చేసినట్లు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్ముజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు యూటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు బదిలీలకు సంబంధించి హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ బదిలీలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న ఆన్లైన్ దరఖాస్తు సబ్మిషన్ చేసేందుకు, వెబ్ ఆప్షన్ కొరకు సర్వీసును అందజేయబడుతుందని తెలిపారు. యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు నిరంతరం బదిలీలు పూర్తి అయ్యేవరకు సహాయ, సహకారాలు, మార్గదర్శకత్వం వహిస్తుందని తెలిపారు. యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ఐటీ సెల్ విభాగాన్ని పదిమంది టీం సభ్యులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు ఉపాధ్యాయుల ఆన్లైన్ అప్లికేషన్ సబ్మిషన్ , వెబ్ ఆప్షన్ నిరంతరం పనిచేస్తారని జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ సంబంధించిన సమస్యలను జిల్లా నాయకత్వం జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడటానికి , పరిష్కరించడానికి ఒక ప్రత్యేకమైన టీంని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి, జిల్లా కార్యదర్శులు ఎం బాలరాజు, ఎం సంధ్యారాణి, శుద్ధపల్లి ప్రసాద్, డివి జనార్ధన్, వై వెంకట్రావు, కెవి నరసింహారావు, బి సోమసుందరరావు, పి శ్రీనివాసులురెడ్డి, ఆర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇంకా శవ రాజకీయాలు చేస్తూనే ఉంది

పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు
రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
పొగాకు గిట్టుబాటు ధరల కోసం
ఈపాటికే ముఖ్యమంత్రి కమిటీ వేశారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వా మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

వైసీపీ శవ రాజకీయాలు ఇంకా కొనసాగిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పొగాకు రైతులు మద్దతు ధరల కల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఒక కమిటీ వేశారన్నారు.వైసీపీ ఇంకా శవ రాజకీయాలు చేస్తూనే ఉందన్నారు.పొగాకు రైతులకు ఎప్పుడు అండగా నిలిచిందని టిడిపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. 2016లో పొగాకు ధరలు పడిపోయిన సమయంలో నాడు సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి మద్దతు ధర కల్పించారన్నారు. కేంద్రం క్వింటాకు రూ. 1500 ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.500 కలిపి రూ.2000 ఇచ్చామన్నారు.పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బర్లి పొగాకును పొగాకు బోర్డు పరిధిలోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉండటం పాపమా కూటమి ధర్మాన్ని పాటించండి

బాలినేనిని విమర్శిస్తే ఊరుకోం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యకర్తలకు అండగా ఉండటం పాపమా అని జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి జడా బాలనాగేంద్ర అన్నారు. గత రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే దామచర్ల మహానాడులో బాలినేని పై చేసిన విమర్శలను జడా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బాలినేని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. అంతేగాని మా నాయకులు పవన్ కళ్యాణ్ అండ లేకుండా నువ్వు గెలవలేవని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి బాలినేని ఏదో పార్టీలో చేరారని మహానాడులో మాట్లాడటం నీ అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. జనసేన పార్టీ అంటే అంత చులకనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ కార్యకర్తలు, నాయకులు లేకుండా తమరికి ఇంత మెజార్టీ వచ్చేదా అని ఎమ్మెల్యే దామచర్లను ప్రశ్నించారు. నువ్వు గెలిచినప్పటి నుంచి ఎంతో అవినీతికి పాల్పడ్డావని, నీకంటే అవినీతి పరుడు ఎవ్వరు ఉండరని, అలాగే నువ్వు సొంత సోదరుడి పైనే కేసులు పెట్టించిన ఘనత నీదన్నారు. నువ్వు రాజీనామా చేసి స్వతంత్రంగా పోటీ చేసి బాలినేని పై ఇప్పుడు వచ్చిన మెజార్టీ సాధించు, నీ గెలుపు అది వాపో, బలుపో తేలిపోతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కూటమి ధర్మాన్ని పాటించకుండా ఒంగోలులో వైసీపీ వారికి ఎమ్మెల్యే దామచర్ల పరోక్షంగా అండగా ఉన్నారని విమర్శించారు. ఇదే విషయాన్ని మా అధినాయకత్వం దృష్టికి తీసుకొని వెళతామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, జడా వెంకటేష్, కృష్ణలత, ఈదర సురేషబాబు, యానామదల నాగరాజు, పార్టీ నాయకులు మోడు బోయిన సురేష్, వల్లెపు మురళి, శ్రావణి కిషోర్, తన్నీరు నాగేశ్వరరావు, పోగుల మురళి, ఎండేటి రంగరారావు, ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొడుకుని హతమార్చిన తండ్రి

# బొలోరా వాహనం విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ



కత్తితో దాడి చేసిన తండ్రి
ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కుమారుడు మృతి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మే 23)

యర్రగొండపాలెం:బొలెరో వాహనం విషయంలో తండ్రి కొడుకుల మధ్య జరిగిన ఘర్షణలో తండ్రి చేతిలో ఉన్న కత్తితో పొడవటంతో కుమారుడు కాశీ విశ్వనాథ రావు అలియాస్ (ఉమర్, 25) మృతి చెందిన సంఘటన యర్రగొండపాలెం పట్టణంలోని పాత పాల కేంద్ర ఎదురుగా శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో మార్కాపురం రోడ్డులోని పాత పాలకేంద్రం ఎదురుగా నివాసం ఉంటున్న టివి లక్ష్మినారాయణ దంపతులకు ఇద్దరు మగ సంతానం వీరిలో రెండో కుమారుడు కాశీ విశ్వనాథ రావుకు బొలెరో వాహనం ఉంది. డ్రైవర్ గా వెళుతుంటాడు. వై కొత్తపల్లిలో నివాసం ఉంటున్నాడు. బొలెరో వాహనం కుమారుడుకు తెలియకుండా తండ్రి టివి లక్ష్మి నారాయణ వాహనాన్ని తీసుకువెళ్లాడు.తనకు తెలియకుండా తన వాహనాన్ని ఎందుకు తీసుకువెల్లవు అని తండ్రిని అడిగాడు. ఈ విషయంపై ఇద్దరి మధ్య ఘర్షణ మొదలైంది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న లక్ష్మినారాయణ కత్తి తీసుకొని వీరంగం సృష్టించాడు. దీంతో ఆయన భార్య కలుగ చేసుకొని వరించేందుకు ప్రయత్నం చేసింది. కానీ ఆమె మీదకు కూడా దాడి చేసేందుకు ప్రయత్నం చేసాడు. ఆ సమయంలో కుమారుడు కాశీ విశ్వనాథరావు తన తండ్రి చేతిలో ఉన్న కత్తిని తీసుకునేందుకు వెళ్లగా ఆ కత్తి కుమారుడి ఎడమ భాగంలో బలంగా కుచ్చుకోవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే హుటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాల తరలించి వైద్య చికిత్సలు అందిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్నీ పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నిందితుడు లక్ష్మినారాయణ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిపారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆరో మహాసభకు తరలివెళ్లిన జర్నలిస్టులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 23)

ఒంగోలులో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆరవ మహాసభ కు పొదిలి, కొనకనమిట్ల మండలాల జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఏపీడబ్ల్యుజే యూనియన్ మహాసభకు తరలి వెళ్లిన వారిలో షణ్ముఖ వెలుగు ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, షణ్ముఖ వెలుగు మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి ఎం ఎన్ రెడ్డి, బేస్తవారిపేట, కనిగిరి ప్రతినిధులు రమణారెడ్డి, సత్యంరెడ్డి, పొదిలి మండల విలేకరులు ముల్లా బడే, నర్రా వెంకటేశ్వరరెడ్డి, రామకోటిరెడ్డి, అహ్మద్, కొండయ్య, బాల నరసయ్య, యర్రంరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చిన్న, తదితరులు ఉన్నారు.

## యోగాసనలతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల వినూత్న నిరసన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరవధిక సమ్మె ఒంగోలు కలెక్టరేట్ వద్ద శుక్రవారం 25వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వినూత్న రీతిలో భారీ ర్యాలీతోపాటు చర్చి సెంటర్లో యోగాసనాలతో మానవహారం నిర్వహించారు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యోగా ఆంధ్ర కార్యక్రమం మద్దతుగా యోగాసనాలు వేశారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వారి న్యాయమైన డిమాండ్లను అలాగే 8పీఎం ఎఫ్ఆర్‌సీ రద్దు చేసి, అలాగే మహిళా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు భద్రత కల్పించాలని కోరారు. ఆరేళ్లు పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే వాళ్ళ ఉద్యోగ భద్రతకై ఈపీఎఫ్ఓను పునరుద్ధిచాలని కోరారు.అలాగే పెరిగిన నిత్యవసర ధరలు భాగంగా వారి జీతాలను కూడా పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంసీఏ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్, జిల్లా సెక్రెటరీ గంట ప్రసన్న జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి రమేష్, కామేష్ దీప్తి, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ఒంగోలు బి.ఎస్.ఎన్.ఎల్. ఆఫీస్ ఆవరణలో మేనేజర్ ట్రైనీ వీరాంజనేయులు, డిప్యూటీ జనరల్ మేనేజర్ అనంత కుమార్ సహకారంతో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు సుమారు 120 మందికి షుగరు, బి పి, ఈసిజి గుండె సంబంధ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మెడికల్ క్యాంపు నందు వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వేమవరపు మహేష్, డయాబెటాలజిస్ట్ ఇన్ఫెక్షన్, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు పరీక్షించి మందులు అందజేశారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉపాస్ హాస్పిటల్ నందు ఏడు రోజుల ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ మరియు వైద్య పరీక్షలలో 50 శాతం రాయితీ అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలిపారు. గుండె సంబంధ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరైన వైద్యం చేయించుకోవడానికి ఉపయోగకరం అవుతుందని ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీధర్ చివుకుల, ఇంటర్వెన్షనల్ కార్డియోలజిస్ట్ తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో ఎస్‌డిఈ ఎం వెంకటేశ్వర్లు , ఉపాస్ హాస్పిటల్ పిఆర్ఓ మల్లికార్జున, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 23)

వలేటివారిపాలెం మండలం బొంత వారి పాలెం గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు, శేషమ్మ కుమారుడు శ్రీహరి, హారిక వివాహం గురువారం రాత్రి వెంగమాంబ కళ్యాణ మండపంలో జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

రోడ్డు ప్రమాదంలో 6 మంది మృతి
మనసును తీవ్రంగా కలచివేసింది
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ప్రకాశం జిల్లా తాటిచెర్ల మోటు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందిన ఘటన తన మనసును తీవ్రంగా కలిచివేసిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అహల్య బాయి హెూల్కర్ 300 శత జయంతి వేడుకలు నిర్వహించిన రజిని



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మే 23)

స్థానిక భీమావారిపాలెం పార్క్ దగ్గర బండ్రెడ్డి రజని చిన్నారులకు అహల్య బాయి హెూల్కర్ 300 శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అహల్య బాయ్ గొప్పతనం గురించి వివరిస్తూ మహారాణి అహల్యా బాయి హెూల్కర్ (1725 మే 31 - 1795 ఆగస్టు 13), మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశ రాణి. రాజమాత అహల్యాబాయి మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ ప్రాంతానికి చెందిన చొండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పరిపాలన కాలంలో హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి పేరొందారు. సేవలు, ధైర్య సాహసాలు, ఆమె రాజ్యంలో సూపరిపాలన గురించి మహిళల ప్రాధాన్యతకు చేసిన అమూల్యమైన కార్యక్రమాల గురించి తెలియజేసారు. అనంతరం చిన్నారులకు స్వీట్స్ అందచేశారు.

## శివారు కాలనీల తాగునీటి సమస్య పరిష్కరించాలి

సిపిఎం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

నగరంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రక్రియ లోపాలు సరిచేసి మూడు రోజులకోసారి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఎం నగరకమిటి డిమాండ్ చేస్తున్నట్లు శుక్రవారం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. నగరంలో సుమారు 50 కాలనీలలో తాగునీటి సరఫరా లేనందున ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలో సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య ప్రచార యాత్రలో శివారు కాలనీలలో ప్రజలు వారానికి ఒక్కరోజు ట్యాంకర్ ద్వారా నీరు ఇస్తున్నారని, వారం నిల్వ ఉండడం వల్ల నీటిలో పురుగులు చేరుతున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేసారు. తాగడానికి గుక్కెడు మంచినీళ్ళు సరఫరా చేయలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉండడం సిగ్గుచేటన్నారు. ఇదిలా ఉండగా మరికొందరు అక్రమార్కులు ఇదే అదనుగా భావించి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అక్రమంగా తరలిస్తూ అక్రమ వ్యాపారం చేసుకుంటున్నారని ఆరోపించారు. నీటి సరఫరా పై నిఘా లేకపోవడంవల్ల అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నీటి సరఫరా అంశం పై , పాలకవర్గం, నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమ నీటి సరఫరాను అరికట్టి, శివారు కాలనీల్లో మూడు రోజులకు ఒకసారి రక్షిత మంచినీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# నేరాల నియంత్రణ, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యం

## బహిరంగ ప్రదేశాలలో నిఘాకు డ్రోన్‌ల వినియోగం

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోం

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మే 23)

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు శుక్రవారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వల్ల అసాంఘిక చట్ట వ్యతిరేక ఘటనలు, నేరాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో ఉన్న వారు ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు, దౌర్జన్యం, ఇతర పలు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆ సమయంలో చిన్న తగాదాలు కూడా తీవ్రమైన నేరాలుగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కూడా కారణమవుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లే ప్రజలకు.. పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రకమైన ప్రవర్తన భయాందోళనలు కలిగించే అవకాశం ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ఒక చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు, అది సమాజ శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ఇటువంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గత రాత్రి జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 51 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. వారిని సంబంధిత న్యాయ స్థానాలలో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పడి వరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 2550 మందిపై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడి లక్ష్యంతో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన యడల సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి, (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.







## శిరిగిరిపాడులో క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసింది

### క్రీడా ఆశయంతో యువత ముందకెళ్లాలి

### బహుమతుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 23)

మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి తిరునాళ్ల మహెూత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా పురుషులు, మహిళల వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం పొద్దుపోయే వరకు హెూరాహెూరిగా సాగింది. ఈ పోటీలో గెలిచిన విజేతలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదిగా బహుమతుల ప్రధానం జరిగింది. ఫైనల్ విజేతలు గా నిలిచిన ఎస్ఆర్ఎం పురుషుల జట్టుకు రూ. లక్ష నగదు, మెడల్స్,ట్రోఫీని అందజేశారు. అలానే మహిళా విభాగంగా విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎం మహిళా జట్టులకు రూ. 75 వేల నగదు, మెడల్స్ ట్రోఫీని అందజేశారు. రన్నర్ గా నిలిచిన ఐవోబీ పురుష జట్టు, సదరన్ రైల్వే మహిళా జట్లకు ఎమ్మెల్యే జూలకంటి బహుమతులను అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతంలో క్రీడా విలసిల్లాలంటే యువతలో క్రీడా ఆశయం పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగు రోజులు పాటు జాతీయ స్థాయిలో ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో టోర్నమెంట్ నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## శ్రీ అమ్మవారి చీరలు బహిరంగ విక్రయం

(షణ్ముఖ వెలుగు, చందోలు, మే 23)



పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారికి భక్తుల సమర్పించిన చీరలు ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల దగ్గర నుంచి బహిరంగవేలం పాట జరుగుతుందని, ఈ పాటకు బాపట్ల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చీరల అమ్మకం జరుగుతుందన్నారు. ఆసక్తి కలభక్తులు చీరల విక్రయంలో పాల్గొనవచ్చని ఆలయ నిర్వహణ అధికారి జి నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# అడిగిన వారికి కాదు, లేదనకుండా సీఎంఆర్ఎఫ్ సాయం

### 10 నెలల్లోనే 454 మందికి రూ.2.87కోట్ల మేర సహాయం

### 101 మందికి రూ.52.54 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 23)

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి అడిగిన ప్రతిఒక్కరికి లేదు, కాదు అనకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అండగా నిలుస్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఒక్క వినుకొండ నియోజకవర్గంలోనే గడిచిన పది నెలల్లో 454 మందికి రూ.2కోట్ల 87 లక్షల 19వేలు సీఎంఆర్ఎఫ్ సాయం ఇవ్వడమే అందుకు నిదర్శనం అన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. వినుకొండ నియోజకవర్గ పరిధిలోని 101 మంది లబ్ధిదారులకు రూ.52,54,652 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చింది లేదని, ఇసుక, బ్రాందీ, విస్కీ, గనుల్లో దోచుకోవడం తప్ప ప్రజలకు సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచీ ప్రజలంతా సచివాలయా నికి కూడా వెళ్లే అవసరం లేకుండా చీఫ్‌విప్ కార్యాల యంలోనే ప్రత్యేక డెస్క్ పెట్టి ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులకు ఎవరు లంచం ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరైనా అడిగితే తనతో చెప్తే జైలుకి పంపిస్తానని హెచ్చరించారు. సస్పెండ్ చేసి ఇంటికి పంపిస్తానన్నారు. ఆస్పత్రుల్లో అనారోగ్యంతో బాధలు పడే వారిని ఆదుకోవాలన్నది చంద్రబాబు ఆలోచనగా చెప్పారు. ప్రజల సౌకర్యం కోసమే ఆ ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. అడిగిన వెంటనే జీడీసీసీబీ బ్యాంకు పదవిని నియోజకవర్గానికి ఇచ్చినందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.







## ‘ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం’ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 23)

మండలంలోని వంగపాడు సచివాలయం నందు కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా “ఉన్నత విద్య నైపుణ్యాలు ,కెరీర్ మార్గదర్శకత్వం” గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ ఉన్నత విద్యలో నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం రెండూ చాలా ముఖ్యమన్నారు. బాలికలు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, వారి భవిష్యత్తు కెరీర్ లక్ష్యాలను గుర్తించడంలో, నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించడంలో సహాయపడతాయన్నారు. మీరందరూ పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదవాలని అన్నారు. నైపుణ్యాలను పెంపొందించడం, కెరీర్ మార్గదర్శకత్వం, ముఖ్య నైపుణ్యాలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ నెల 22వ తేదీ నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాలలో మీరందరూ పాల్గొని యోగా చేయాలన్నారు. అనంతరం బాల్య వివాహాలు నిర్మూలిస్తామని, ఉన్నత విద్య నభ్యసిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ సరాజ్, ఆశ వర్కర్ ఎం సలోమి, అంగన్వాడీ హెల్పర్ షేక్ బేబీజాన్, కిశోర బాలికలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన సీఎం చంద్రబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత్ రక్షణ, అంతరిక్ష రంగ భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా సమగ్ర రోడ్ మ్యాప్, థీమాటిక్ డిఫెన్స్ హబ్స్, డీఆర్‌డీవో అనుబంధిత ఉత్తమతా కేంద్రాలు, వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు, విధాన ఆవిష్కరణల వరకు విస్తరించిన ప్రతిపాదనలతో వంటి అంశాలపై, ఆంధ్రప్రదేశ్ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో తన వంతు పాత్ర పోషిస్తుందని తెలియజేశారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకెళ్లే లక్ష్యంతో కీలకమైన పోలవరం-బనకచెర్ల ప్రాజెక్టు గురించి, కేంద్ర-రాష్ట్ర సహకారంతో నడిచే ఈ నదుల అనుసంధానల గురించి వారితో చర్చించారు.

# అశ్రు నయనాలతో ముగిసిన ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కె వెంకట రాజు అంతిమయాత్ర

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇంటెలిజెన్స్ ఐజీ పిహెచ్‌డి రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మే 23)

బాపట్ల జిల్లా చీరాల పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ 1924 కె.వెంకట రాజు, ఇంటెలిజెన్స్ విభాగం నందు విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం గుంటూరు నుంచి చీరాలకు కారులో వస్తుండగా అర్ధరాత్రి సమయంలో పెదనందిపాడు - పర్చూరు రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం అయన స్వస్థలమైన చీరాల పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో వారి కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కె.వెంకట రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతడి కుటుంబానికి పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు.ఇంటెలిజెన్స్ ఐజీ పిహెచ్‌డి రామకృష్ణ, కె వెంకటరాజు పార్థివ దేహానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలీస్ శాఖ నుండు మట్టి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. చీరాల డిఎస్పీ మోయిన్, రీజినల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ వి శ్రీరాం, బాపట్ల ఇంటిలిజెన్స్ ఇన్స్‌పెక్టర్ జివి నారాయణ, చీరాల 2 టౌన్ ఇన్స్‌పెక్టర్ నాగభూషణం, చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది కె వెంకటరాజు అంతిమయాత్రలో పాల్గొని స్థానిక స్మశాన వాటికలో కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.





# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)

రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాతా శిశు వైద్యశాలను సందర్శించి, ఆసుపత్రిలోని ఓపి రిజిస్ట్రేషన్ విధానాన్ని సంబంధిత రిజిస్టర్స్‌ను పరిశీలించారు. జనరల్ ఓపి వార్డును, ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్ ను, ఆపరేషన్ థియేటర్‌ను, ఫోస్ట్ నెటల్ వార్డు, కాన్పుల వార్డు, స్టెరిలైజేషన్ రూమ్ ను, యాంటినెటల్ వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు పై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని (జీజీహెచ్) సందర్శించి ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ వార్డులను, చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్ కు అందిస్తున్న భోజనం జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో అలసత్వాన్ని ప్రదర్శించారాదనీ జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు సత్వరం వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ను విజిట్ చేసి చేస్తున్న మరమ్మతు పనులను పరిశీలించడం జరిగిందన్నారు. మాతా శిశు వైద్యశాలలో ఎంఎన్‌బీయు యూనిట్ పనులు జరుగుతున్నాయన్నారు. పది రోజుల్లో సంబంధిత పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.

అలాగే జిజిహెచ్‌లో సదరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం వచ్చిన వారితో మాట్లాడటం జరిగిందని, వారు కూడా కొన్ని విషయాలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన వైద్య సేవలు అందిచేలా వైద్యులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే జిజిహెచ్ లో కూడా ఎంఎన్‌బీయు యూనిట్ పనులు పురోగతిలో వున్నాయని, పురోగతిలో వున్న మరమ్మతు పనులను సత్వరం పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రద్దీ ప్రదేశాల్లో, సభలు, సమావేశాల సమయంలో తగిన దూరం పాటించడం, రద్దీ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు మాస్కులు ధరించడం, ముఖ్యంగా చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరికైనా కరోనా లక్షణాలు కనుపడితే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, మాతా శిశు వైద్యశాల సుపరింటెండెంట్ డా వెంకటరావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్) సుపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, సంబంధిత ఆసుపత్రుల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నెల్లూరు జిల్లా మహానాడులో
# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

## భారీగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 23)**

నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ మినీ మహానాడు జరగగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని, నియోజకవర్గంలో జరిగిన మినీ మహానాడులో నియోజకవర్గంలోని 7 ప్రధాన సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాలను అస్తవ్యస్తంగా విభజించి, కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా నుండి నెల్లూరు జిల్లాలో కలిపి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది. కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సోమశిల ఉత్తర కాలువ ద్వారా 1.5 టీఎంసీ నీటిని తీసుకురావాలని ఆయన ప్రతిపాదించారు. "ఈ పనులు పూర్తయితే వందల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది, అనేక గ్రామాలకు తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. పాలేరు, మన్నేరు నదులపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించవచ్చని, ఉలవపాడు మండలంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మ్యాంగో మార్కెట్, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే, కందుకూరు పట్టణంలో ప్రధాన ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి నార్త్ బైపాస్ రోడ్డు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం, మెట్ట ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గానికి వెలుగొండ ప్రాజెక్టు జలాలను తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రతిపాదించారు. ఈ ప్రధానమైన సమస్యలను పరిష్కరిస్తే కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన పై ప్రతిపాదనలను పార్లమెంటరీ పార్టీ జిల్లా మినీ మహానాడు వేదికగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. పై తీర్మానాలను కడపలో జరిగే పార్టీ మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# సొంత నిధులతో వంతెన నిర్మాణం

## జన్మదినం సందర్భంగా ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మే 23)**

బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మరోసారి వారి గొప్ప మనసు చాటుకున్నారు. బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గతంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మ గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ బాపట్ల ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా , ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చేపడతామని చెప్పి, మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా నేడు సొంత నిధులతో సుబ్బారెడ్డి పాలెం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేశారు. ఈ వంతెన ఏర్పాటుతో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డుకు ఎటువంటి సౌకర్యం లేనందువలన ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డుకు సుఖమయమైంది. గతంలో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా నేడు వారి ఇబ్బందులు అన్ని తీరిపోయాయి. అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 23)**

కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో కొలువైన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి నుంచి హనుమాన్ జయంతి వరకు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమాన్ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ఈ ప్రాంతంలో కరువు, కాటకాలు లేకుండా చల్లగా దీవించాలని స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ దాసరి మురళి, గోనుగుంట్ల పవన్ కుమార్, నరేష్, విజేత కాలేజీ కరస్పాండెంట్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 23)**

పొదిలి టౌన్‌లో పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈ నెల 28వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పొదిలి పట్టణానికి విచేయుచున్న సందర్భంగా శుక్రవారం హెలిప్యాడ్ స్థలాన్ని, పొగాకు బోర్డులో జరుగుతున్న వేలం తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్, ప్రకాశం జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వెఎస్సార్సీపీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, ప్రకాశం జిల్లా మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ వై ఎమ్ ప్రసాద్‌రెడ్డి(బన్నీ), ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లిటిల్ వింగ్స్ ప్రీ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 23)**

ఒంగోలు నగరం లాయర్ పేట ఎక్స్టెన్షన్ వద్దగల రాజీవ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ వింగ్స్ ప్రీ స్కూల్ ను ఒంగోలు దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. అనంతరం దామచర్ల మీడియాతో మాట్లాడుతూ వృత్తి రీత్యా వైద్యులైన శ్యామ్ కుమార్, పులకితలు ప్రీ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న పిల్లల కేర్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రీ స్కూల్ ఏర్పాటు చేశారన్నారు. మంచి విద్యను అందించి తల్లిదండ్రుల మన్ననలు అందుకోవాలని దామచర్ల ఆకాంక్షించారు. ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ లిటిల్ వింగ్స్ ప్రీ స్కూల్ స్థాపించిన వైద్యులను అభినందించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను లిటిల్ వింగ్స్ ప్రీ స్కూల్ లో చేర్పించాలని కోరారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ బి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లల మానసిక స్థితిపై అధ్యయనం చేసిన తర్వాత తన భార్య పులకితతో కలిసి ప్రీ స్కూల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు సెక్రటరీ దాయనేని ధర్మ, నాయకులు బండారు మదన్, బొడ్లపాటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.